క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక





జగదీష్, అధ్యక్షుడు

నర్సంపేట : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాడబలిజ సంఘం డివిజన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు శాన ఉమామహేశ్వర్, గుంపెల్లి మునీశ్వర్, మహదేవుని రాజవీరు సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా మహదేవుని జగదీష్, ఉపాధ్యక్షుడిగా పెనాల రమేష్, కార్యదర్శి కాపాటి నాగేందర్, కోశాధికారి మహదేవుని స్రవంతి, సహాయ కార్యదర్శిగా యజ్ఞం రవీందర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ వాడబలిజ సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం ఎల్ల వేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బద్రి శ్రీనివాస్, చరణ్, రాజు, రాజేందర్, కాపాటి రాజయ్య పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా..



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని జీజీఆర్‌పల్లి గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కోఆర్డినేటర్ కడారి కుమారస్వామి తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి సురేందర్, కోశాధికారిగా మిట్టపెల్లి రాజు, సహాయ కార్యదర్శిగా మలిశెట్టి మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఆర్థికసాయం



నల్లబెల్లి : మండల కేంద్రానికి చెందిన ఎర్రల సుమన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి తనతో కలిసి చదువుకున్న పదో తరగతి మిత్రులు ఆర్థిక సాయాన్ని ఆదివారం అందించారు. సుమన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మిత్రుల నుంచి సేకరించిన రూ.25 వేల ఎఫ్‌డీని సుమన్ కుమారుడు చింటుకు అందించారు. ఈ కార్యక్రమంలో మేకల మోహన్, మంద రాజు, గంగిశెట్టి నాగేందర్ గుప్తా, గుమ్మడి వేణు, కడియాల సురేష్, బొట్ల పవన్, పల్నాటి మూర్తి, సామల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఫ్రిడ్జ్ బహూకరణ



వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలోని పర్వతాల శివాలయానికి వడ్లకొండ గ్రామానికి చెందిన కోదాటి కిశోర్‌రావు-పావని దంపతులు ఆదివారం రూ.35వేల విలువ గల వంద లీటర్ల ఫ్రిడ్జ్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు కిశోర్‌రావు-పావని దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందలో ఐదు గురికి, కడారిగూడెం గ్రామానికి చెందిన ఒకరికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాలతో ఆయా గ్రామాల్లో ఆదివారం అందజేసినట్లు ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మార్కెట్ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, నూనె భిక్షపతి, బొప్పరి సోమయ్య, సర్పంచ్‌లు సుంకరి సాంబయ్య, మంద సతీష్, ఎంపీటీసీలు గొడిశాల శ్రీనివాస్, పిట్టల జ్యోతి రమేష్, నాయకులు అంబటి, స్వామి, శశిధర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కుమారస్వామి, యాకయ్య, జ్యోతి యాదగిరి, రాజ్‌కుమార్, కవిరాజ్, రాజు తదితరులు ఉన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

సంగెం : మండల సర్వసభ్య సమావేశాన్ని నేడు(సోమవారం) ఎంపీపీ కళావతి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కొమురయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల పరిధిలోని అధికారులు ఆయా శాఖలకు సంబంధిత సమగ్ర సమాచారంతో, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

కేంద్రంపై 'పోస్ట్‌కార్డు' యుద్ధం

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- వ్యవసాయానికి అనుసంధానిస్తే పురోగతి



చెన్నారావుపేట: ఉత్తరాలు చూపుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, రైతులు

చెన్నారావుపేట : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ఉత్తరాలు (పోస్ట్‌కార్డు) యుద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో ఉత్తర యుద్ధం కార్యక్రమంలో భాగంగా రైతులు ఉత్తరాలు రాసి ఆదివారం మంత్రికి పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండవీటి పావని, ప్రదీప్‌కుమార్, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పీ కో అప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి, మాజీ ఎంపీపీ జక్క అశోక్, బీఆర్ఎస్ నాయకులు కంది కృష్ణచైతన్య, నాయకులు తదితరులు ఉన్నారు.

దుగ్గొండిలో..

దుగ్గొండి : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తే అన్నదాతలు మరింత ఆర్థిక పురోగతి సాధించే అవకాశం ఉందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని పొనకల్‌లో ఉపాధి పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు పోస్టు చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడారు. ఉపాధిహామీ పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపునకు పాల్పడుతోందన్నారు. ఉదయం, సాయంత్రం ఫొటోలు ఉంటేనే ఉపాధి కూలీకి వేతనం ఇస్తామనడం సమంజసం కాదన్నారు. ప్రతి రైతుకు చెందిన ఎకరం పొలానికి 100కూలీల టోకెన్‌లు ఇస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్రం అన్నదాతలకు న్యాయం చేసే వరకు ఉద్యమం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ కాట్ల భద్రయ్య, సర్పంచ్ బొమ్మగాని ఊర్మిళ, ఎంపీటీసీ బండి జగన్, సురావు రాజేశ్వర్‌రావు, మేర్గు రాంబాబు, పిల్లల వేణు, మోర్తాల రవి, వాడికారి



దుగ్గొండి: పొనకల్ గ్రామంలో..



ఖానాపురంలో..

బాబురావు, ఎండీ రహీం, అన్వేష్, రాజుకుమార్, భార్గవ్, శ్యామ్ , శ్రవణ్ పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని భాంజీపేట గ్రామంలో ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని నిరసిస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి పోస్టల్ కార్డు సందేశం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

అనుసంధానం చేయాల్సిందే..

ఖానాపురం : ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాల్సిందేనని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండలంలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి పోస్ట్‌కార్డు ద్వారా ఉత్తరాలు పంపే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి దారుణమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ భూస రమ, అశోక్‌యాదవ్, జాటోత్ సదర్‌లాల్, కొమ్మాలు, బాబురావు, కొమ్మాలు, ఉపసర్పంచ్ సామెల్, తదితరులు పాల్గొన్నారు.

కూలీలు, రైతులు ఏకం కావాలి

నల్లబెల్లి : ఉత్తర ఉద్యమంలో ఉపాధి కూలీలు, రైతులు ఏకమై ఉద్యమించాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని నారక్కపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఉత్తర ఉద్యమాన్ని చేపట్టారు. బీఆర్ఎస్ నాయకులు, రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర మంత్రికి ఉత్తరాలు పోస్టు చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, సర్పంచ్ వక్కల మల్లమ్మ, ఎంపీటీసీ ఒడేల విజయ, నాయకులు గందె శ్రీనివాస్, కారుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో బీసీల అణచివేత

నర్సంపేట రూరల్ : తెలంగాణలోని బీసీ వర్గాలను అన్ని రంగాల్లో అణచివేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఓబీసీ మోర్చా డివిజన్ కోఆర్డినేటర్ మండ కార్తీక్‌గౌడ్ అన్నారు. నర్సంపేట మండలంలోని పలు గ్రామాల్లో పల్లె పల్లెకు ఓబీసీ.. ఇంటింటికి బీజేపీ.. అనే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు ఉపాధి కల్పన అంటే బర్లు, గొర్ల పెంపకమేనా అని, తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బీసీలను తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం, త్వరలో నోటిఫికేషన్ అంటూ ఊరించిందన్నారు. ప్యాకేజీలు మాట్లాడుకొని లీకేజీ చేసి బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. తొమిదేళ్ల పాలనలో ఉద్యోగాలు రాక ఎంతో మంది ఆత్మహత్య చేసుకున్నప్పటికి ఈ ప్రభుత్వానికి పట్టింపే లేకుండా పోయిందని విమర్శించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు ముత్తినేని వెంకన్న, కట్కూరి దామోదర్‌రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు వెల్దండి మార్కండేయ, నాయకులు బండారు సాంబయ్య, బర్ల ప్రశాంత్, గంగిడి శ్రీనివాస్‌రెడ్డి, కొమ్మ కుమార్, విజయ్, కృష్ణ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

'ఏసుక్రీస్తు స్మరణలో మానవాళి'



తిమ్మరాయినిపహాడ్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, గురువులు



నంబర్‌వన్ కాలనీ చర్చిలో ఈస్టర్ ఎగ్‌తో భక్తులు

చెన్నారావుపేట : మరణం గెలిచి తిరిగి లేచిన క్రీస్తు స్మరణలో ప్రపంచ మానవాళి సంబుర వేడుకలు జరుపుకుంటున్నారని విచారణ గురువులు యాగారెడ్డి, రెవ సహోదర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్, నంబర్‌వన్ కాలనీ, క్రీస్తునగర్, జల్లీ, గురిజాల, లింగగిరి గ్రామాలలోని చర్చిలల్లో ఆదివారం ఈస్టర్(క్రీస్తు పునరుత్థాన) పండుగ ఆరాధనలు వైభవంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామున ఆలయాలకు చేరుకుని ప్రార్థనలు చేశారు. అనంతరం ఫాదర్ యాగారెడ్డి, రెవ సహోదర్, పాస్టర్ సురేష్‌లు ఈస్టర్ సందేశాన్ని చదివి వినిపించారు. ప్రపంచంలో మరణించి సజీవంగా తిరిగి లేచిన లోక రక్షకుడు క్రీస్తు అని అన్నారు. ప్రతి ఒక్కరిలో శాంతి, సమాధానం కలుగాలని, దేవుని ఆశీస్సులతో వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈస్టర్‌కు గుర్తుగా కోడిగుడ్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఇ.స్వప్న, ఆకుల అశోక్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బండారి భిక్షపతిగౌడ్, గట్ల రవీందర్, గట్ల హనోక్, శంకేశి రంజిత్, మంజుల, ఆకుల సుభాషిణి, పెద్దలు ముదురుకోళ్ల సాంబయ్య, మర్రి రమేష్, పెంతల శ్రీనివాస్, కందిక సునిల్, కన్నం భాస్కర్, పృథ్వీరాజ్, పవన్, నవీన్, అజయ్, పూర్ణ, స్వామి, ఏలియా, అరుణ్, అభిలాష్, గౌతమ్, సింగారపు అశోక్, సాగర్, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఈస్టర్ పర్వదినం

వర్ధన్నపేట : ఈస్టర్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ దేవాలయం(చర్చి)లో ఆదివారం తెల్లవారు జాము నుంచే ఈస్టర్ వేడుకలు కనులపండుగగా ప్రారంభమయ్యాయి. గుడ్ ఫ్రైడే రోజున సిలువపై అసువులు బాసిన ఏసు ప్రభువు మూడో రోజున(ఆదివారం) సమాధి నుంచి భక్తులకు దర్శనమిచ్చే రోజున ఈస్టర్ పండుగను క్రైస్తవులు జరుపుకుంటారు. మండలంలోని నల్లబెల్లి గ్రామంలోని ఎక్లేషియా పెంతకోస్తు చర్చిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్స్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. క్రిస్మస్ తర్వాత అంతటి ప్రాముఖ్యత కలిగిన పండుగగా ఈస్టర్‌కు గుర్తింపు ఉందన్నారు. 40 రోజుల పాటు క్రైస్తవులు ఉపవాసం ఆచరిస్తుండగా ఈస్టర్‌తో ఉపవాసాలు ముగుస్తాయని తెలిపారు. ఆహార పదార్థాలు, నగదును పేదలకు ఈస్టర్ రోజున క్రైస్తవులు దానమిస్తారని చెప్పారు. కార్యక్రమంలో భాస్కర్, అనిల్, ప్రవీణ్, అంబేడ్కర్, సునీల్ కుమార్, రజిత, విజయ, రక్షణ, సౌజన్య, మసీలా, కృష్ణవేణి, రజిత తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: చర్చిలో ప్రసంగిస్తున్న ఫాదర్

ఆత్మీయ సమ్మేళనంలో అభివృద్ధిని చాటాలి

రాయపర్తి : తెలంగాణ పునర్నిర్మాణం కోసం సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపట్టిన అభివృద్ధి ఫలాలను ప్రజలకు చాటాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో త్వరలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సభ కోసం సన్నాహక సమావేశానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదేళ్ల కేసీఆర్ పాలనలో ఊరూరా జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు చాటీ బీఆర్ఎస్ పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించేలా పార్టీ శ్రేణులు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షుడు ఆకుల సురేందర్, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుధీర్‌రెడ్డి

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నర్సంపేట రూరల్ : గురిజాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ మడిపెద్ది రాములు, టీడీపీ వార్డు మాజీ సభ్యుడు మచ్చిక రవి, బీఆర్ఎస్ యూత్ నాయకుడు మచ్చిక రాజు, దొడు రమేష్, చిన్నపెల్లి లక్ష్మణ్‌లతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. వీరికి ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

సన్మానం

ఐనవోలు : ఇటీవల హైదరాబాద్‌లో దళితరత్న అవార్డును అందుకున్న బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్‌ను కొండపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ దళితుల రాజ్యాధికారం కోసం ప్రతి దళితుడు పోరాటం చేయాలన్నారు. దళితులు చైతన్య వంతులై జాతి అభివృద్ధికై పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. పిట్టల సుధీర్, సొసైటీ వైస్ చైర్మన్ మాదాసి బాబు, సర్పంచ్ కట్కూరి రాజమణి, ఆత్మ కమిటీ జిల్లా డైరెక్టర్ కట్కూరి రాజు, నాయకులు కట్కూరి బెన్‌సన్, శ్రీరామోజు సతీష్ ఉన్నారు.

'బలగం' ప్రదర్శన

నెక్కొండ : 'బలగం' సినిమా మన ఊరు కథ.. కాదు కాదు ఇది మన ఇంటింటి కథే. మండలంలోని అలంకానిపేట జెడ్పీ ఉన్నత పాఠశాల (2003-04) పదో తరగతి పూర్వ విద్యార్థుల సౌజన్యంతో గ్రామంలో శనివారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. తెలుగు ప్రజలకు ఎంతలా మెప్పించిందంటే గ్రామస్తులందరిని ఒక్క దగ్గరికి చేర్చి తెగిపోయిన బంధాలను తిరిగి కలిసేంతలా.. ఉంది బలగం సినిమా. ఒకప్పుడు గ్రామాల్లో అందరూ కలిసి ఒక చోట చేరి సినిమాలు చూసే వారు. అంతకు ముందు వీధి నాటకాలు, బాగోతాలను ఆస్వాదించేవారు. నేడు ఓటీటీ వేదికగా వచ్చినా ఊరంతా కలిసి ఒక చోట చేరి చూసేలా బలగం సినిమా ఉందని గ్రామస్తులు చెప్పుకొంస్తున్నారు. చిన్న చిన్న అపార్థాలు గొడవలకు కారణమై బంధాలను దూరం చేస్తోంది. మనుషుల మధ్య పెరిగిన దూరం, చావు ఇతి వృత్తంతో అల్లి తెరకెక్కిన బలగం సినిమా ప్రేక్షకుల (గ్రామస్తులు)ను భావోద్వేగాలకు గురి చేసింది. ఇప్పటికే పలు గ్రామాల్లో బలగం సినిమా ప్రదర్శనలు కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి, కర్పూరపు శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



బలగం సినిమాను తిలకిస్తున్న గ్రామస్తులు

గంగమ్మ తల్లికి బొమ్మల కొలువు

వర్ధన్నపేట : మండలంలోని చెన్నారంలో ఆదివారం గంగమ్మ తల్లికి యాదవ కులస్తులు బొమ్మల కొలువు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి డప్పు చప్పుళ్లు, వాయిద్యాల నడుమ బోనాలు, నూతన వస్త్రాలు, పసుపు బియ్యం సమర్పించారు. పాడి పంటలు సమృద్ధిగా, ఆయురారోగ్యాలతో ప్రజలంతా సంతోషంగా ఉండేలా దీవించమని వేడుకున్నారు. అనంతరం పెద్ది రాజు ఆధ్వర్యంలో గంగమ్మ కథ, బొమ్మల కథ వినిపించారు. ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు ధర్మయ్య, సారంగం, అశోక్, సంజీవయ్య, మహిళలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



బొమ్మల కొలువు నిర్వహిస్తున్న పూజారులు

కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలి

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : బీఆర్ఎస్ కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. దామెర క్రాస్ రోడ్‌లోని ఓ ఫంక్షన్‌హాల్ లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసమ్మేళనంలో ఆత్మకూరు మండలకేంద్రంతో పాటు మండలంలోని నాగయ్యపల్లె, అక్కంపేట, అగ్రంపహాడ్, చౌళ్లపెల్లి, లింగమడుగుపల్లె, పెద్దాపూర్, కామారం, తిరుమలగిరి, గుడెప్పాడ్, కొత్తగట్టు, మల్కపేట గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని పార్టీ పునాదులైన కార్యకర్తల కష్ట సుఖాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు.ప్రతి కార్యకర్త గర్వపడాల్సిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతున్నాయన్నారు. దేశంలో రాష్ట్రం రోల్‌మోడల్‌గా నిలుస్తున్నదని ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పితామహుడు అని అన్నారు. తెలంగాణలో రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులు చేశామన్నారు. గ్రామాలలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అసత్యపు ప్రచారాలను కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. రానున్న రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, ఏఎంసీ చైర్‌పర్సన్ బొల్లెబోయిన రాధరవియాదవ్, వైస్‌ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్సంపేట: బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట : నర్సంపేట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ నాయకుడు బంక రవీందర్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, మహబూబాబాద్ పార్లమెంటు కో కన్వీనర్ జాటోత్ సంతోష్ నాయక్, పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజేందర్, పంజాల రాము, గుంటి వీరప్రకాశ్, చిలువేరు రజనిభారతి, గూడూరు సందీప్, ప్రవీణ్‌కుమార్, జూలూరి మనీష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని అయోధ్యనగర్ గ్రామానికి చెందిన కో ఆప్షన్ సభ్యుడు భద్రు గుండెపోటుతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ జర్పుల అశోక్, ఉపసర్పంచ్ లింగమూర్తి, రాజు, లింగారెడ్డి, రాజు, తావుర్య పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెం శివారు నంబర్ 3కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కాగా మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. శ్రీనివాస్, గోపాల్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.

రెచ్చిపోతున్న మొరం మాఫియా



- కనుమరుగవుతున్న కెనాల్ గట్టు
- దర్జాగా నిబంధనల ఉల్లంఘన
- పట్టించుకోని అధికారులు

సంగెం : మండల పరిధిలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. సెలవు రోజుల్లో, ఆదివారం వస్తే చాలు మాఫియా కోరలు చాస్తోంది. రాత్రి కాగానే గుట్టలు, కెనాల్ గట్ల వెంట ఉన్న మొరాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్న అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రకృతి సంపదను దోచుకుంటున్న మట్టిమాఫియాను కట్టడి చేయాలని పలు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పేరుకే అనుమతులు..

ఐబీ అధికారుల నుంచి ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కంపెని పేరుపై ఈ నెల 8నుంచి 10వ తేదీ వరకు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే 11టిప్పర్ల ద్వారా 2వేల క్యూబిక్ మీటర్ల మొరం తీసుకునేల అనుమతి ఉంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా మండలంలోని షాపూర్ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ గట్టు నుంచి రాత్రి, పగలు తేడా లేకుండా మొరం తవ్వకాలను ఇష్టారాజ్యంగా చేపడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. తాజాగా ఆదివారం రాత్రి 7గంటల సమయంలోను మొరం తవ్వకాలు కొనసాగుతున్నట్లు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా మొరం తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

మా దృష్టికి రాలేదు..

మొరం తరలింపునకు అనుమతి ఉన్నట్లుగా మా దృష్టికి రాలేదు. శుక్రవారం, శనివారం, ఆదివారం మూడు రోజులు సెలవు కారణంగా కార్యాలయం మూసి ఉంది. ఎస్సారెస్పీ మొరం తరలింపునకు అనుమతి తీసుకున్నట్లు మాకు ముందుగా సమాచారం ఉంటే రెవెన్యూ సిబ్బంది ద్వారా మొరం తరలింపు నిబంధనలు పాటిస్తున్నారా లేదా పర్యవేక్షించే వాళ్లం.

- రాజేశ్వర్‌రావు, ఇన్‌చార్జ్ తహసీల్దార్

కాల్వల్లో పిచ్చిమొక్కల తొలగింపు



ఖానాపురం : పాకాల ఆయకట్టు పరిధిలో గల కాల్వల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. ఆయకట్టు పరిధిలో పూర్తిస్థాయిలో పంటల సాగు అవుతుంది. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో వెంటనే ఆయకట్టు కాల్వల్లో పిచ్చిమొక్కల తొలగింపు చేపట్టాలని ఎంపీపీ ప్రకాశ్‌రావుకు సూచించారు. ఈ మేరకు కాల్వల్లోకి ట్రాక్టర్లను దింపి పిచ్చిమొక్కల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. చివరి ఆయకట్టుకు నీరు అందించే విధంగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.